since: 2007

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : మంఖాల దాసు

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com

తెలంగాణ సోమవారం, 27 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 171 పేజీలు 10 వెల : 6/-

# రోల్‌మోడల్‌గా తెలంగాణ.. అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు

- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా నిలుస్తోంది. 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది. దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచింది. ప్రభుత్వం తన మాటకు కట్టుబడి 27 రోజుల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చే రూ.500కే ఎల్‌పీజీ సిలిండర్ పథకం కింద రూ.433.2 కోట్ల సబ్సిడీని అందించింది.

మిగతా 9లో..







- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- ఇది ప్రజా ప్రభుత్వం..ప్రజల మేలు కోరేది
- లబ్ధిదారుకీ అందుతాయి మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజల మేలు కోరేదని మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండలం, పెంబర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చే స్తున్న 4 పథకాలు ఇందిర మ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను మంత్రి కొం డా సురేఖ, ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎంఎల్‌ఎలతో కలిసి ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, సురేఖ మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం ప్రారంభించామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా గ్రామంలోని అర్హులందరికీ భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మొదటి విడతగా రూ. 6000 చొప్పున ఆత్మీయ భరోసా అందిస్తున్నామన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఇళ్లు లేని పేద కుటుంబాలకు విడతల వారీగా ఎంపిక చేసేందుకు పెంబర్తి గ్రామాన్ని మోడల్‌గా తీసుకున్నామని అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా.. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న రూ.10 వేలను 12 వేలకు పెంచామని అన్నారు. దేశంలోనే మొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కింద రూ.2 లక్షలు మాఫీ చేశాం. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎలు కెఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు
- ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను, కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు సీఎం అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.11.80కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నామని అన్నారు. పదేండ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలను బీఆర్ఎస్ నాయకులు వెనకేసుకున్నారని విమర్శించారు. విద్యా ఉద్యోగాల కల్పనలో అగ్రభాగాన నిలిచా మని, అధికారంలోకి రాగానే 55,163 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టు తెలిపారు. కొడంగల్ గడ్డమీది నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించాలని పని చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కండ్లుమండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమికి విత్తనం ఎంత అనుబంధమో.. రైతులకు సంక్షేమ పథకాలు సైతం అంతే అనుబంధంగా ఉంటాయని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే..

గిట్టుబాటు ధర, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. గతేడాది ఆగస్టు 15న 25 లక్షల మంది ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేసినట్టు తెలిపారు. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని అన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు

మిగతా 9లో..

# ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఎలా ఇవ్వరో చూస్తాం



- ఇందిరమ్మ ఇళ్లకు నీ ఇంట్లో డబ్బులిస్తున్నావా?
- బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బలహీన వర్గాల ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా? ఈ ఇళ్లకు ఏమైనా నీ ఇంట్లో డబ్బులు ఇస్తున్నవా?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. బలహీన వర్గాల ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఎలా ఇవ్వరో తామూ చూస్తామన్నారు. గృహజ్యోతి, అంత్యోదయ పథకాలకు దీన్ దయాళ్ పేరు ఎలా పెట్టారని నిలదీశారు. ఆయన ఏమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేశారా అన్నారు. గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

పది నెలల కాలంలో తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో రూ. 37 వేల కోట్లు వసూలు చేసిందని, అందులో తెలంగాణకు ఇచ్చింది ఎంతని ప్రశ్నించారు. దివంగత మాజీ ప్రధాని వాజపేయి.. ఇందిరమ్మను కాళీమాతతో పోల్చారని గుర్తు చేశారు. ఆమె పట్ల అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుండి రాష్ట్రానికి ఒక్క రూపాయన్నా అదనంగా తీసుకువచ్చారా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కారర్క్రమాలను కేటీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారని, కడుపు మంట తగ్గించుకునేందుకు ఆయనకు ఈనో ప్యాకెట్లు పంపిస్తానని ఎద్దేవా చేశారు.

## ఒక గ్రామంలో ఓట్లేస్తేనే గెలిచారా?

### భట్టి విక్రమార్కను ప్రశ్నించిన కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఎన్నికలప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ పథకాలు అందజేస్తామని అబద్ధపు హామీలను ఊదరగొట్టి.. ఏడాది తర్వాత మండలంలో ఒక గ్రామానికి పథకాలంటూ ప్రజలకు వెన్నుపోటు పొడుస్తారా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా చేసుకొని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి ప్రకటించడం తగదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి ఒక గ్రామంలోనే మీరు ఎన్నికల ప్రచారం చేశారా? మీ గ్యారెంటీ కార్డులిచ్చారా? మండలానికి ఒక గ్రామంలో ఓట్లేస్తేనే అధికారంలోకి వచ్చారా? అని భట్టి ని నిలదీశారు. పథకాలు రాని గ్రామాల్లో రేపటినుంచి ప్రజా రణరంగమేనని హెచ్చరించారు. కాగా, మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఆ సామాజిక వర్గానికి దక్కిన గౌరవమని కేటీఆర్ అన్నారు.

# టైమ్స్ ఆఫ్ వార్త

since: 2007

తెలుగు దిన పత్రిక

www.timesofvartha.com

జనరల్ న్యూస్ GENERAL NEWS

సోమవారం, 27-01-2025

2


## రైతు వేదికలు వద్ద ఎగిసిన మువ్వన్నెల జెండా



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులంచ రైతు వేదిక వద్ద చింతకాని రైతువేదిక వద్ద, జగన్నాధపురం రైతువేదిక వద్ద నువ్వెన్నెల జెండాని ఎగరవేసినారు. చింతకాని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి మానస ఎగరవేయగా, నాగులవంచ రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి బంధం కళ్యాణి జెండా ఎగరవేసినారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, అంబటి వెంకటేశ్వరరావు, వంకాయలపాటి సత్యనారాయణ, సిలివేరు సైదులు, ఆలస్యం బసవయ్య, ఆలస్యం శ్రీను, ఎల్లంపల్లి సతీష్, కోలేటి పెద్ద బ్రహ్మం, ఆలస్యం కృష్ణమూర్తి, ఆలస్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే జారె

### అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే నా లక్ష్యం

- ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పది సంవత్సరాల్లో ప్రజలకు ఏం చేసింది
- జాబితాల పేర్లు రాని వాళ్ళు ఆందోళన చెందకండి మళ్లీ దరఖాస్తు చేసుకోండి
- అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం
- జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్





చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

ఎన్నికల్లో చెప్పిన విధంగానే ప్రతి హామీని అమలు చేసుకుంటూ వస్తున్నామని. అందులో భాగంగానే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని. ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను ఒకే రోజు ప్రారంభించుకోవడం జరిగిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవం, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని అర్హులైన లబ్ధిదారు లందరికీ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మెనూ పేస్టోలో పొందుపరిచిన విధంగా అన్ని పథకాలను అమలు చేసుకుంటూ వస్తున్నామ న్నారు. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు మండలాల్లో మండలానికి ఒక గ్రామ పంచాయతీ చొప్పున ఐదు గ్రామపంచాయతీలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఆ గ్రామంలో ఉన్న అర్హులందరికీ మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీ లో అర్హుల అందరిని ఒకేసారి గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 105 గ్రామపంచాయతీలు ఉండగా ఐదు గ్రామపంచాయతీలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఇదే రీతిలో అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా అధికారులు పర్యటించి అర్హులను గుర్తించి వారికి కూడా మంజూరు పత్రాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఒకవేళ ఎవరికైనా లిస్టులో పేరు రాకుంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే మరుక్షణం కూడా ఆలోచించకుండా అర్హులు అయితే వెంటనే అతనికి కూడా మంజూరు పత్రం ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈరోజు బెండలపాడు గ్రామంలో 672 మందికి రైతు భరోసా, 246 మందికి ఇందిరమ్మ ఇళ్ళు, 144 మందికి కొత్త రేషన్ కార్డులు, 56 మందికి ఇందిరమ్మ ఆత్మీ య భరోసా,కు చెందిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం జరుగుతుంటే అది జీర్ణించుకోలేని ప్రతిపక్ష బిఆర్ఎస్, పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాల మీరు ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఇకపై ప్రభుత్వంపై పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మేము కూడా ఏ విధంగా సమాధానం చెప్తామో త్వరలో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, హౌసింగ్ పీడీ, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం గోవిందరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యానాయక్ ఫజల్ బక్షి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, సారేపల్లి శేఖర్, ఎస్డి రసూల్, సంకా శంకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో సంస్కృతి కార్యక్రమాలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఉన్నత పాఠశాలలో సంస్కృతి కార్యక్రమంలో జండా వందన సందర్భంగా సంస్కృతి కార్య క్రమాలు మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాలలో జనవరి 26 సందర్భంగా సంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు రిటైర్డ్ గెజిటెడ్ అంబటి శాంతయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు మును కుంట్ల సుబ్బారావు వంకాయల పాటి సత్యం,సిలువేరు సైదులు,పాము ఏసు, తోట కూరి పుల్లారావు, ఆలస్యం బసవయ్య ,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ నేత మందా క్రిష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

### శుభాకాంక్షలు తెలిపిన దళిత జర్నలిస్టుల ఫోరం కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ,పద్మభూషణ్,పద్మ విభూషన్ పురస్కారాల్లో గత 40 సంవత్సరాల నుంచి తెలుగు రాష్ట్రాలలో సామాజిక ఉద్యమాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందా క్రిష్ణ మాదిగకి జనవరి 26న పద్మశ్రీ ప్రకటించటం పట్ల మండల దళిత జర్నలిస్టుల ఫోరం కమిటీ సభ్యులు దేగల వేలాది,యంగల గౌతం,మందా సత్యనందం లు హర్షం వ్యక్తం చేస్తు మందా క్రిష్ణమాదిగకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుభాకాంక్షలు తెలిపారు.నాలుగు దశాబ్దాలుగా దళిత ఉద్యమాల్లో ముందుండి పోరాడుతు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏ పదవి ఆశించకుండా దళిత ఉద్యమాల్లో భాగస్వాములయ్యారనీ అన్నారు రిజర్వేషన్లలో మాదిగలకు సరైన వాటా అందాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలనే డిమాండ్‌తో 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్)ను స్థాపించారనీ,నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం వందలాది కార్యక్రమాలు, పోరాటాలు చేస్తున్న కృష్ణ మాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం గమనార్హం అని అన్నారు.ఎస్సీల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని ఇటీవలే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మంద కృష్ణ మాదిగ పోరాటం విజయానికి చేరువైందనీ వారు అన్నారు. భవిష్యత్తులో క్రిష్ణ మాదిగ మరిన్ని అవార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు వారు తెలిపారు



## బహుమతులు అందించిన అంబేద్కర్ యూత్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రిపబ్లిక్ డే సెలబ్రేషన్లలో ప్రాథమిక పాఠశాల బొప్పారం గ్రామలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలకు అంబేద్కర్ యూత్ వారు బహుమతులను అందించడం జరిగినది.

## ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ అల్తాఫ్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ కు జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా కలెక్టర్ జిల్లా కలెక్టర్ నుంచి మెమెంటో నందుకున్నారు.డాక్టర్ అల్తాఫ్ కు ఉత్తమ వైద్యాధికారిగా గుర్తింపు పట్ల సూపర్వైజర్లు కృష్ణారావు, జ్యోతి రత్న, డాక్టర్ వేణుమాధవ్ ,ఏఎన్ఎం సుజాత ,నర్సమ్మ తదితరులు అభినందన వ్యక్తం చేశారు.తనకు అవార్డు రావడానికి చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,సూపర్వైజర్లు,డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు సమిష్టి కృషితో అన్ని రంగాలలో నూటికి నూరు శాతం కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేయడం వలనే నాకు అవార్డు వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రయ్య చిత్రపటానికి పలువురు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన కూచిపూడి చంద్రయ్య చిత్రపటానికి పలువురు ప్రముఖుల నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుడు ,చింతకాని మండలమాజీ మండల పరిషత్ అధ్యక్షులు కోపూరి పూర్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించినారు. కాంగ్రెస్, తెలుగుదేశం ,సిపిఎం, సిపిఐ ,సిపిఐ ఎంఎల్, భారతీయ జనతా పార్టీ, టిఆర్ఎస్ పార్టీల ప్రజా ప్రతినిధులు ,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు ,సొసైటీ అధ్యక్షులు ,పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు .

## రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించాలి

### కేంద్రీయ విద్యాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్

### అనంతరం గణతంత్ర దినోత్సవ విశిష్టత ను

### విద్యార్థులకు వివరించిన ప్రిన్సిపాల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





మహబుబాబాద్ జిల్లా న్యూస్: భారత రాజ్యాంగ స్ఫూర్తిని భారత పౌరులుగా మనమందరము ఎల్లప్పుడూ గౌరవించాలని కేంద్రీయ విద్యాలయము మహబూబాబాద్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ అన్నారు. ఆదివారం పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భాన్ని విద్యార్థులకు గుర్తు చేస్తూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను కొనియాడినారు.భారత పౌరులు ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచు కోవాలని ఆకాంక్షించినారు. మతం, కులం, ప్రాంతం, లింగ బేధం లేకుండా.. ప్రజాస్వామ్య సూత్రాలతో, రాజ్యాంగము మనందరికీ సమాన హక్కులను కల్పించినదనీ తెలిపినారు. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర వీరులను స్మరించుకుంటూ వారి వేషాధారణలో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించినారు. అనంతరము జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు టెన్జిన్ డోల్మా ,రితీష్ మౌర్య, సతీష్ చౌదరి ,దుర్గాప్రసాద్, క్రాంతి, శ్రీలత, ఆఫ్రిన్, శుక్లా, మోసిన్ బేగ్,అమన్ పాషా,ఫీరోజ్, సుమిత్ తో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో ఎగిసిన మువ్వన్నెల జెండా



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ అన్ని గ్రామపంచాయతీలలో రిపబ్లిక్ డే సందర్భ ంగా జాతీయ జెండాలను గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ఎగరవేసినారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శులు తాజా మాజీ ప్రతినిధులు గ్రామస్తులు అంగన్వాడీ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జగన్నాధపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.జగన్నాధపురం గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద , మరియు ప్రాథమిక పాఠశాల వద్ద పంచాయతీ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించారు. స్వీట్లు, చాక్లెట్లు, అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంక టేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ,ఆయా ఎర్రమల పద్మ, చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మహిళా మండల అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, గ్రామ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, తాళ్లూరి రమేష్,సింగ్ కిషోర్,గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది,ప్రజలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన కలెక్టర్ పోలిసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా లోని ఎన్టీఆర్ స్టేడియం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండా ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎగురవేసారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 101అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో ఏక చక్ర సేవాసమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కన్నుల పండుగగా నిర్వహించారు.101 అడుగుల ఎత్తులో గల పతాకాన్ని ఎగురవేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభి వృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అంద జేస్తున్నామని తెలిపారు. పిల్లలు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు, కళాకారులు,సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, వ్యాపార వాణిజ్య వేత్తలు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
27-01-2025
3

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశు వైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం, హౌసింగ్, ట్రాన్స్ కో, ఆర్టీసీ, వైద్యారోగ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రవాణా శాఖ, 108, 102 అంబులెన్స్ లు, సంచార పశు వైద్యశాల తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్లు నమూనాతో కూడిన హౌసింగ్ శకటానికి మొదటి బహుమతి దక్కగా, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న ఆర్టీసీ శకటం ద్వితీయ, వైద్యారోగ్య శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కుటుంబ సభ్యులందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నాలుగు కొత్త పథకాల అమలు

### ప్రారంభించా న ఎమ్మెల్యే రామచంద్రనాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం తుమ్మల చెర్వు తండాలో నాలుగు పథకాలకలు కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు పథకాలు సంబంధించి ప్రారంభం కార్యక్రమము కు గౌరవ చీఫ్ డోర్నకల్ శాసనసభ్యులు జె. రామచందు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభం చేసినారు..ఈ కార్యక్రమము కు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి యం.రామారావు, అధ్యక్షత వహించుట జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,బి.బీమ్లా తొర్రూరు ఆర్ డి ఓ చిన్న గుడూరు తహశీల్దార్ మహ్మద్ అలీ, ఆర్ ఐ వెంకన్న పంచాయతీ కార్యదర్శి రోజా, మండలములో ని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల గ్రామ స్థాయి మరియు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. నాలుగు పథకాలకు సంబంధించి వివరించి అనంతరం అర్హులు అయిన 11 రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (18) , ఇందిరమ్మ ఇండ్ల (57 ) మందికి మంజూరీ ఉత్తర్వులు పంపిణీ చేయుట జరిగింది రావుల రామ్ రెడ్డి గుండుగంటి కమలాకర్ వెంకటేశ్వర్లు బిక్కు ఆదాం నాగేష్ పాల్గొన్నారు

## చిన్న గూడూరు జెడ్‌పిఎస్ఎస్ స్కూల్‌కు 1987-88 పూర్వ విద్యార్థుల బహుమతి బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులందరూ పాఠశాలకు 20 వేలు విలువ చేసే డెకరేషన్ టెంట్ అలంకరణ బహుకరణగా ఇవ్వడం చాలా గర్వంగా ఉందని హెడ్మాస్టర్ ఎన్ రవికుమార్ గారు అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలను అభివృద్ధి చేయడమనేది ఎంత విలువైందన్నారు. ప్రభుత్వ పాఠశాల మనబడి మన గుడి లాంటిదన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధికి కృషి చేసినట్లయితే ప్రభుత్వ బడి అభివృద్ధి చెందుతుంది. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివి గొప్ప గొప్ప అవకాశాలు అందుకోవచ్చు అన్నారు. పూర్వ విద్యార్థి గాడిపెల్లి శ్రీహరి మాట్లాడుతూ... జన్మనిచ్చిన తల్లి తండ్రులను, ఊరును, చదువుకున్న స్కూల్ ను మరవ వద్దని, పాఠశాలకు ఏదో ఒక రూపంలో గుర్తుండే విధంగా ఉపయోగపడే విధంగా ఉండాలని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు పాఠశాలను మరవ వద్దని తమ తోటి పూర్వ విద్యార్థులు సహకారంతో రిపబ్లిక్ డే సందర్భంగా ఈ అలంకరణ సామాగ్రిని అందిచామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు హాజరై ప్రధానోపాధ్యాయునికి బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో జెట్టి వెంకన్న, జక్కి నాగేశ్వరరావు, చక్రధర్, పొన్నం రమేష్, దేశగాని రమేష్, నర్సయ్య, రూప్ల, రాజ్య, నాగన్న, బిక్షపతి లు పాల్గొన్నారు.

## ఖాజాపూర్ లో ఉచిత వైద్య శిబిరం..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలురా మండలం ఖాజాపూర్ గ్రామంలో ఆదివారం ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో 55సంవత్సరాలు పైబడిన వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఊరు వదిలి వివిధ ప్రాంతాలలో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్న వారందరు ఒక అసోసియేషన్ గా ఏర్పాడి గ్రామంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించలనే సంకల్పంతో ఈ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వారికి గ్రామంలో ఉన్న పలువురు ముందుకు వచ్చి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మానవాళికి సేవ చేయడం మహోన్నతమైన కార్యమని, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించడం వల్ల చాల వ్యాధులను నియంత్రించి నిర్మూలించవచ్చు అని, యెందరో వైద్య రంగ నిపుణులు తరచు చెబుతూ ఉంటారని అన్నారు. వైద్య శిబిరంలో బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, సిబిసి, థైరాయిడ్, కిడ్నీ, లిపిడ్ ప్రొఫైల్, ఐరన్, కాల్షియం,హెచ్ బిఏ1సి,ఈయేసార్ తో కుడినా 80 కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు.ఫిబ్రవరి 1 న టెస్టల రిపోర్టులతో పాటు వైద్యులతో కన్సల్టేషన్ కి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సురేష్ చిద్రపు, బస్వంత్ రావు కర్నాటే, ల్యాబ్ టెక్నీషియన్లు మధుకర్ మచ్చుకురి, నితిన్ మచ్చుకురి, విట్టల్ సోన్‌కాంబ్లే, రాహుల్ సోన్‌కాంబ్లే తధితరులను, గ్రామస్థులు అభినందించారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించిన అభిమాని సమీర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఏడవ వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌండ లను వారి అభిమాని బోర్ మెకానిక్ సమీర్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలిపారు. వారి ఐదేళ్ల మున్సిపల్ పాలకవర్గం కాలంలో వారి శాయశక్తుల కృషి చేసి వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, మంచిఅభిమానాన్ని చూడకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాడీ శీను, నాయకులు నార్ల ఉదయ్, రమేష్, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు బైరి సుధాకర్ గౌడ్. కార్యదర్శి గంట చందు. సీనియర్ పాత్రికేయులు లతీఫ్ బాయ్. బర్ల సుధాకర్. శ్రీకాంత్ రెడ్డి. మోయిన్. మామిళ్ల రాజు. సాయ గౌడ్. సత్యం. హైమద్. జాడే గోపాల్. డాంగే గంగాధర్. ఎన్ శ్రీనివాస్. నరేష్ గౌడ్. మధుసూదన్ రెడ్డి. పోచిరాం రామా గౌడ్.యునుస్. ఆనంద్. హనుమాన్లు. రవీందర్గౌడ్. మోహన్. సుభాష్. పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్నిఆవిష్కరించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతదేశ 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రవ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ ఆఫీసులో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ ఆఫీసులో జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. బిజెపి నాయకులు తృప్తి శివప్రసాద్, కోణాల గంగారెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు చిదరసాలు, పుల్కం గోపాల్ ,వాజ్పాయ్, శ్రీకాంత్, గుడుగుట్ల అనిల్ కుమార్, రాజు, అశ్విన్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బారాస కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ బారాస పార్టీ ఆద్వర్యంలో అంబేద్కర్ కి పూలమాల వేసి, బారాస పార్టీ కార్యాలయంలో ఆదివారం జాతీయ జెండను అగరవేసిన బాన్సువాడ బారాస పార్టీ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ . ఈ కార్యక్రమంలో చాకలి మహేష్, గౌస్, శివ సూరి, చాకలి సాయిలు, సంజయ్, శంకర్, రజాక్, మొగులయ్య తధీతరులు పాల్గొనడం జరిగింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
27-01-2025


# రేపల్లెవాడ గ్రామంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టింది. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసాఅర్హులైన ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలియజేశారు. ఆదివారం మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో నాలుగు గ్యారంటీ పథకాల పంపిణీ కార్యక్రమాలు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు లబ్ధి చేకూర్తాయని తెలియజేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులన్నిటిని సర్వే చేశామని అర్హులకు పథకాలు లబ్ధి చేకూర్చేందుకు మండల అధికారులు శక్తివంచలు లేకుండా పనిచేస్తున్నారని తెలియజేశారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉ ంటే దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి లబ్ధి చేకూరుస్తామని స్పష్టం చేశారు. రేపల్లెవాడ గ్రామాన్ని మోడల్ గ్రామంగా గుర్తించి అందరికీ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అందుతాయని తెలియజేశారు .అర్హులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉ పాధ్యక్షులు మదుపల్లి భాస్కర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా తమ గ్రామాన్ని గుర్తించినందుకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ ,ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు కాంగ్రెస్ మండల నాయకులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు



పాలాభిషేకం నిర్వహించి, టపాసులు కాల్చి,మహిళలు ఆనందోత్సవాలతో కేరింతలు వేసి , స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఏవో మానస ,మండల స్పెషల్ ఆఫీసర్ విజయరావు, పంచాయతీ కార్యదర్శి రామారావు, ఏపీఓ కోటయ్య ,కాంగ్రెస్ మండల నాయకులు కూరపాటి కిషోర్ బందెల నాగార్జున , కన్నెబోయిన గోపి, తోటకూరి ప్రగతి, సట్టు వెంకటేశ్వర్లు, బొర్రా ప్రసాద్, ఆలస్యం బసవయ్య, ఓర్సు వీరభద్రం, కొప్పుల గోవిందరావు, వనం చెన్నప్ప, ఎస్.కె పాష, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామాలు ఇన్చార్జులు, మండల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పై దాడి



- బిఆర్ఎస్ కార్యకర్తకు పగిలిన తల
- గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు
- దాడిని ఖండించిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు
మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో పలువురికి తీవ్ర గాయాలైన ఘటన చంద్రుగొండ మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉ న్నాయి.చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించి ప్రజా పాలనలో మంజూరైన నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి వెళ్లారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్



నాయకులు గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ ఎంపీడీవో కు ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారని అడిగారు. ఎంపీడీవో బెండలపాడు గ్రామ పంచాయతీలో ఉ న్నానని తెలపడంతో మేడ మోహన్రావు గ్రామ పంచాయతీకి చేరుకొని ఎంపీడీవోతో మాట్లాడు తుండగా.కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు విచక్షణ రహితంగా మోహన్ రావు పై దాడి చేసి కొట్టారు. దీనిని చూసి అడ్డుకోబోయిన బిఆర్ఎస్ కార్యకర్త పోడియం రవి ని విచక్షణారహితంగా తలపై కొట్టడంతో తల పగిలింది. ఇరువురు ఒక్కసారిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న గ్రామస్తులు అందరూ వచ్చేసరికి దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు అక్కడి నుంచి పారిపోయారు. జిల్లా నాయకుడు పై దాడి జరిగిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు భారీగా బెండలపాడు చేరుకోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు,అందరూ కలిసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పంచాయతీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు.గ్రామంలో జరిగిన ఘర్షణ విషయం తెలుసుకున్న ఎస్సై శివరామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సముదాయించి నిరసన విరమింపజేశారు.అనంతరం బిఆర్ఎస్ నాయ కులు పోలీస్ స్టేషన్ కు చేరుకొని దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేశారు.దోషులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడి జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు,అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను అధికారికంగా ప్రారంభించిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని నాగారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు,రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద జేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం పదేళ్లలో పేదలకు రేషన్ కార్డులు అందివ్వ లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాజు,తహసిల్దార్ వరప్రసాద్,ఎడిఏ రాజు,, ఎం పీడీవో బషీరోద్ధిన్, వెంకన్న ,ఎజాస్, నార్ల సూరి,గోపాల్ రెడ్డి ,రచప్ప,అధికారులు పాల్గొన్నారు.

## బోర్లాం గ్రామంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపిటిసి పెద్దప్పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

76వగణతంత్ర దినోత్సవ సందర్భంగా బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్ద పట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి తన నివాస సమీపంలో గల పార్క్ ముందు ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,పుర ప్రముఖులు, యువజన సంఘం సభ్యులు, స్పెషల్ ఆఫీసర్, గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రటరీ ,సిబ్బంది ,ఆశ వర్కర్లు , విద్యార్థిని, విద్యార్థులు , వివిధ రాజకీయపార్టీనాయకులు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# గార్లపాడు లో విజయవంతమైన గ్రామసభ



అర్హులైన లబ్ధిదారులందరికీ అర్హత పత్రాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా పథకాలు వంద శాతం అమలులో భాగంగా మోడల్ విలేజ్ గా ఎంపికైన గార్లపాడులో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ పండుగ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.మండల ప్రత్యేక అధికారి కథారి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఎంపీడీవో రూరావత్ రమాదేవి,ఎంపిఓ వివి సుబ్రమణ్య శాస్త్రి,ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్,ఏపీవో కృష్ణకుమారి లు పాల్గొని లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందించారు.గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు,16 మందికి నూతన రేషన్ కార్డులు,27 మందికి ఆత్మీయ భరోసా,రైతు భరోసా 633 మందికి మంజూరైన పత్రాలను అధికారులు అందించడం జరిగినది.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మార్చి వరకు పథకాలు పంపిణీ నిరంతరం ఉంటుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలియజేశారు. పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం





పిట్లం మండల కేంద్రంలో ఆదివారం నాడు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో , పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు . మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వేణుగోపాల్ , స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు .

## బోర్లం గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల కు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయులు సాయిరాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో యువత గ్రామ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు భారీగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నాగవ్వ అంబేద్కర్ సంఘం నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ నర్సింలు,అంబేద్కర్ సంగం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, గ్రామ అంబేద్కర్ సంగం అధ్యక్షులు ఎన్ .సాయిలు, మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సాయిలు ,మాజీ వార్డ్ మెంబర్స్ మన్నె నాగ భూషణం,పూజం జీవన్,అంబేద్కర్ సంగం ప్రధాన కార్యదర్శి మన్నె అనిల్ ,దళిత సంగం నాయకులు పాస్టర్ సాయిలు, కొత్తపల్లి సాయిలు, మన్నె గంగారాం ,బేగరి సాయిలు, జగ్గా ఆనంద్, దొంతుల నరేష్, గుజ్జరి దిలీప్, సత్యవ్వ, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బీర్కూర్ లో బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ను బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో తాసిల్దార్ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బీర్కూరు గ్రామ మాజీ ఎంపీటీసీ పోగు నారాయణ , బీసీ సంక్షేమ సంఘం బీర్కూరు మండలం అధ్యక్షులు నాగరాజు , బీర్కూర్ గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోతుల వెంకటేశం , పోతుల నర్సింలు , కుమ్మరి సాయిలు , మద్దూర్ నరసింహులు , బీర్కూరు గ్రామ బీసీ సామాజిక వర్గానికి చెందిన సభ్యులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను దిగ్విజయం చేసినారు.

## ఉత్తమ అవార్డుకు పిట్లం తహసిల్దార్ ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల తహసిల్దార్ వేణుగోపాల్ ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ అవార్డుకు ఎన్నికైనట్లు న్యూస్ టుడేతో తెలిపారు. ఇప్పటి వరకు 7 సార్లు ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎంపికైనట్లు తెలిపారు నా విజయం వెనుక సిబ్బంది ప్రోత్సాహంతోనే సమిష్టి కృషి, పట్టుదలతో పనిచేయడం వల్లనే ఈ అవార్డులు గెలుపొందడం సాధ్యం అవుతున్నాయని తెలిపారు.

TIMES OF VARTHA (27-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/27/2025 6:50 AM Page 5



# జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద, గాంధీ చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నెహ్రూ పార్క్ వద్ద నూడ చైర్మన్ కేశ వేణు, రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్ గారు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత దేశాన్ని రాజరిక పాలనలో కాకుండా ప్రజలందరికి స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వపు హక్కులు కల్పిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా పాలన అందించాలని, రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో పరిపాలించిన పాలకులు ఏ స్వాతంత్రం కొరకు స్వేచ్ఛ కొరకు అయితే రాజ్యాంగాన్ని అమలు చేశాము వాటన్నింటినీ కాలరాస్తూ వ్యవస్థలన్నింటినీ తుంగలో తొక్కుతూ ప్రజల యొక్క స్వాతంత్రాన్ని ప్రశ్నించే గొంతు నొకుతారని ఆయన అన్నారు. ఎంతో మంది మేధావులు రాజ్యాంగ విలువలు కాపాడితే ప్రస్తుతం ఆ విలువలను నాశనం చేస్తూ,ప్రజల స్వచను హరిస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తూ ఈ రోజు కేంద్రంలో పాలన కొనసాగుతుందన్నారు. కావున ప్రజలందరూ రాజ్యాంగ విలువలు కాపాడే విధంగా రాజ్యాంగ విలువలకు తూట్లు పోస్తున్న వారిని ఎక్కడికక్కడ ప్రశ్నించాల్సిన బాధ్యతా మా ఉందని, మరొక్క జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మనలా మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్, జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షులు మీసాల సుధాకర్ రావు, జిల్లా సేవదల్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఎసి సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా ఫిషర్మన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ ఫయ్యాం, కార్పొరేటర్ కుదుస్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇషా, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగర ఎస్సీ అధ్యక్షులు వినయ్, నగర మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఎజాజ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, కౌడపు శరత్, స్వామి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి, సుజాత, మల్లైకా బేగం, అపర్ణ, పద్మ,లవంగ ప్రమోద్, సంగెం సాయిలు, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం

## ఉత్తమ అధికారిగా ఎంపీడీవో బయ్యారపు అశోక్ కు అవార్డు




చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

ఉత్తమ సేవలు కనబరిచిన అధికారులకు అందించే ఉత్తమ సేవా పురస్కారలో భాగంగా చంద్రుగొండ మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో బయ్యారం అశోక్, ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా అందుకున్నారు. ఎంపీడీవో తో పాటు చంద్రగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య, ఉత్తమ సూపర్డెంట్ గా ఎన్.సి.హెచ్ నరసింహారావు, ఉత్తమ సూపర్వైజర్ గా రఘు, ఉత్తమ బిఎల్వోలుగా చంద్రుగొండ పోలింగ్ బూత్ నెంబర్ 53 మీనాక్షి, పోకల గూడెం పోలింగ్ బూత్ నెంబర్ 45 ఉమారాణి, ఉత్తమ ఎంప్లాయిస్ గా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న అధికారులు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సహకారంతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రోత్సలంతో మండల ప్రజలకు ఉత్తమ సేవలను అందించడం జరిగిందన్నారు. ఆ సేవలకు గాను మాకు ఉత్తమ అవార్డులు రావటం జరిగిందన్నారు ఇదే స్ఫూర్తితో తమ విధులను నిర్వహిస్తామని తెలిపారు.

# మీ సొంతూళ్లలో హామీలు అమలు జరిగాయా..?

- నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- లేకుంటే కాంగ్రెస్ నేతలు రాజకీయాల నుంచి తప్పు కుంటారా..?
- దమ్ముంటే నా ఛాలెంజ్ ను స్వీకరించండి
- ఇందిరమ్మ రాజ్య మంటే మీ ఇష్టా రాజ్యమా..?
- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చెప్పేవి జోకర్ మాటలు, చేసేవి బ్రోకర్ పనులు
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు పుట్టి పెరిగిన గ్రామాలలో ఎన్నికల హామీలు నూరు శాతం అమలు జరిగాయా..? అవినిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా.. లేకుంటే కాంగ్రెస్ నేతలు రాజకీయాల నుంచి తప్పుకుంటారా..? దమ్ముంటే నా ఛాలెంజ్ ను స్వీకరించండి అని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హామీల అమలులో ప్రజలకు సర్కారు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలను మండలానికి ఒక గ్రామం చొప్పున నిజామాబాద్ జిల్లాలోని 35మండలాల్లో కేవలం 35 గ్రామాల్లోనే ప్రారంభించారని ఆయన తెలిపారు. అవి కూడా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వగ్రామం భీమ్ గల్ రహమత్ నగర్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్వగ్రామం రేకులపల్లి, బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి స్వగ్రామం సిర్నాపల్లి,ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్వగ్రామం అంకాపూర్, కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి స్వగ్రామం కోమన్ పల్లి, ఎంపి అరవింద్ స్వగ్రామం వేల్పూర్ వంటి ముఖ్య నేతల సొంతూళ్లలో తప్ప ఇతర గ్రామాలలో ప్రభుత్వ పథకాల ఊసేలేదన్నారు. ఈ 35 గ్రామాలలో ఏ ఊరికైనా పోదాం.. ప్రజలతో మాట్లాడుదాం.. నూరుశాతం హామీలు అమలవుతున్నాయని ప్రజలు చెబితే నేను అక్కడికక్కడే రాజకీయాలను వదిలేస్తా... లేకుంటే కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు వదిలేసి ముక్కు నేలకు రాస్తారా..? అని జీవన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ ప్రజలను మోసగిస్తోందని, అందుకే ఎక్కడ చూసినా జనాగ్రహజ్వాలలే కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ తుగ్లక్ సీఎం రేవంత్ రెడ్డి అని, ఆర్మూర్ తుగ్లక్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అని, నిజామాబాద్ తుగ్లక్ ఎంపీ అరవింద్ అని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చెప్పేవి జోకర్ మాటలు, చేసేవి బ్రోకర్ పనులుగా పేర్కొంటూ ఆయన విమర్శలు చేశారు. ఒక్క రూపాయికే వైద్యం అందిస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మోసాలపై ప్రజలు తిరగ బడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పై కాంగ్రెస్ నాయకుల వీరంగాలకు, అడుగుదీసి అడుగేస్తే పెడుతున్న అక్రమ కేసులకు, బీఆర్ఎస్ భయపడే రకం కాదన్నారు. తాము పోరాడుతూనే ఉంటామని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలో ఎండగడుతూనే ఉంటామని జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నూడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వి. సత్య ప్రకాష్, తెలంగాణ శంకర్, చింతకాయల రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గ్రామపంచాయతీలో ముువ్వన్నెల జెండా..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో జాతీయ జెండాను గ్రామ స్పెసల్ ఆఫీసర్ విజయరాజు ఎగరవేసినారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి,వివిధ పార్టీల నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, వంకాయలపాటి సత్యనారాయణ ,సిలివేరి సైదులు ,ఆలస్యం బసవయ్య, పాముఏసు,కోలేటి పెద్దబ్రహ్మం,కంభం నాగేశ్వరరావు, ఏరదేశి గోపాలరావు, ఆలస్యం శంకర్ , కందర బోయిన తిరపయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అడకాస్‌పల్లిలో సంక్షేమ పథకాలను ప్రారంభించిన చైర్మన్ కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గంలో కోటగిరి మండల కేంద్రంలో అడ్కస్ పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో పేదలకు రేషన్ కార్డులు అందివ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలోస్పెషల్ ఆఫీసర్ అలీమొద్దీన్, మతహసిల్దార్ గంగాధర్ ఎంపీడీఓ, శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ హన్మంతు , మాజీ జెడ్పిటిసిలు శంకర్ పటేల్, పుప్పాల శంకర్, కొట్టం మనోహర్, ఎజాస్, నార్ల సూరి, గోపాల్ రెడ్డి ,శ్రీధర్, రెడ్డి రామకృష్ణ, రేఖ భాయ్, వ్యవసాయ అధికారులు టి.రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మార్కెట్ కమిటీలో మండలానికి చెందిన నలుగురికి చోటు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పార్టీ కోసం పని చేసిన నాయకులకు పెద్దపీట వేశారు.మండలానికి నాలుగు డైరెక్టర్ పదవులు లభించాయి. మండలంలోని రావినూతల గ్రామానికి చెందిన వట్టికుంట రామకృష్ణ,చిరునోముల గ్రామానికీ చెందిన అనుమోలు వెంకటేష్,రామాపురం గ్రామానికి చెందిన దొంతి నారాయణ,బ్రాహ్మణపల్లి గ్రామానికి వంగాల రామరావులను మార్కెట్ డైరెక్టర్ పదవులు వరించాయి.తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావుకి,కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ,చేబ్రోలు వెంకటేశ్వర్లు ,మండల నాయకులకు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రూరావత్ రమాదేవి జండా ఎగరవేయగ, తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ జెండా ఎగరవేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కడగంట్ల మధుబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ స్రవంతి, విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ నందిపాటి మనోహర్, ఇరిగేషన్ కార్యాలయంలో డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు,స్త్రీ శక్తి భవన్ లో ఏపీఎం కట్టా సురేంద్ర బాబు జండా ఎగురవేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సై, ఎంపీడీవో లు మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు మాత్రమే కాదు.దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా మారిన రోజు కూడా, ఇదో చరిత్రాత్మక ఘట్టం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి , రెవిన్యూ ఇన్స్పెక్టర్లు గుగులోత్ లక్ష్మణ్, రమాదేవి, ఏపీఎం కృష్ణకుమారి. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతి ఉట్టి పడేలా పంచ కట్టుకొని గణతంత్ర దినోత్సవ వేడుకలు


టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అద్భుతంగా నిర్వహించారు మన దేశ సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు ఈ సాంప్రదాయ దుస్తులు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్, నాయక్ తహసిల్దార్ సత్యనారాయణ, గిరిధర్ శీతల్, సిబ్బంది పాల్గొన్నారు



# పాఠశాలకు విరాళాలు ఇచ్చిన గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని పాతర్లపాడు ప్రాథమిక పాఠశాల పాఠశాలలో జండా వందన సందర్భంగా పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సామినేని శ్రీనివాసరావు రూ.5000లు విరాళంగా అందజేసినారు. అదే సందర్భంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట శ్రీనివాసరావు కూడా లైన్స్ క్లబ్ సహాయంతో 20 బెంచీలు అందజేయడం జరుగుతుందని తెలిపారు .అందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదారపు నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రసాదు, తేలు కుంట శ్రీనివాసరావు ,సీతయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ




మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ రాజకీయ పార్టీల దిమ్మెల వద్ద, ఆటో యూనియన్ కార్మికులు, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారం అశోక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో జి వినయ్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఎంఎల్ నరసింహారావు, పశు వైద్యశాలలో సంతోష్ కుమార్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకట ప్రకాష్, ఐసిడిఓ కార్యాలయంలో సిడిపిఓ సలోమి, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజిద్, బిఆర్ఎస్ దిమ్మె వద్ద ధారా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద దారం గోవిందరెడ్డి, బిజెపి దిమ్మె వద్ద నల్లమోతు రఘుపతిరావు, టిడిపి దిమ్మె వద్ద వారాధి సత్యనారాయణ, బీఎస్పీ పార్టీ దిమ్మె వద్ద ఇనుముల పిచ్చయ్య, జూలూరుపాడు, కొత్తగూడెం, వియ్యంబంజర ఆటో అడ్డాల వద్ద అడ్డ ప్రెసిడెంట్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్ కం ఓనర్స్, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పదేండ్లలో చేయలేనిది ఏడాదిలో చేసి చూపిస్తున్నాం...






● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పదేండ్లలో చేయలేనిది.. ఏడాదిలో చేసి చూపిస్తున్నామని,పదేండ్లలో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేల కోట్ల అప్పులను ప్రజలకు ఇచ్చాడని ఇప్పుడు తమ ప్రభుత్వం అప్పులకు సంబంధించి వడ్డీలను చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలలో అర్హులైన లబ్దిదారులకు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని,అందులో బాగంగానే నేడు నాలుగు పదకాల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.గత ప్రభుత్వం పది ఏళ్లు అధికారంలో వుండి బోధన్ నియోజక వర్గాన్ని పట్టించుకోలేదని,అభివృద్దిని గాలి కొదిలేశారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్ల మంజూరులో,రేషన్ కార్డుల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని అందుకే తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయభరోసా,వంటి కార్యక్రమాలు అమలు చేయడానికి లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ కుల మత విబేదాలకు వ్యతిరేకమని,కావున కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు.ఈ సందర్బంగా జైతాపూర్ గ్రామానికి గ్రందాలయంను మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పులిశ్రీనివాస్,మాజీ జడ్పిటిసి రజితయాదవ్,మండల ప్రత్యేకాధికారి ప్రదీప్,జిల్లా గ్రందాలయ సంస్త చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,పార్టీ నాయకుడు గడుగు గంగాదర్, తహసీల్దార్ దన్వాల్, ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ మన్మోహన్ శాస్త్రి, సొసైటీ చైర్మన్ కరుటూరి నారాయణ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు లింగం,మాజి ఎంపీటీసీ సూరిబాబు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బిళ్ళ రామ్మోహన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కామప్ప, వ్యవసాయ అధికారి సిద్ధి రమేశ్వర్, ఎపీఎం శ్రీవాణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొబ్బిలి శ్రీనివాస్,కిషోర్, శంకర్ నాయుడు,రాధాకిషన్ గౌడ్,ఎల్లయ్యయాదవ్,భాస్కర్ రెడ్డి,కృష్ణ,రాజుగౌడ్, నిరడి రవికుమార్,బుడ్డ పోశెట్టి, సంజయ్,కుమార్, రవిగౌడ్,పలువురు పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఊరు.. వాడా.. త్రివర్ణ శోభితం..!



### ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మండలంలోని వివిధ గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామారావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఝాన్సీ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మెహబూబా అలీ, హై స్కూల్లో హెచ్ఎం రవికుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ కార్యాలయాల్లో స్వీట్లు పంచారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి అణగారిన వర్గాలకు నిమ్న జాతి వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత అంబేద్కర్ దక్కిందని వక్తలు తెలిపారు. రాజ్యాంగం అనుసారమే నేడు పరిపాలన సాగుతుందని అన్నారు. సార్వభౌమాధికారం, సౌభ్రాతృత్వం అందరికీ సమాన హక్కు కల్పించి నేటి తరానికి, సమాజానికి అంబేద్కర్ పెద్ద దిక్కైనాడని వక్తలు వివరించారు రామ్ సింగ్ నాయక్ నాగేష్ ఆదాం ఉప్పలయ్య జీవన్ పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ సంస్థల్లో, కళాశాలలో, పాఠశాలలొ, రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపిం చా రు. పాఠశాలలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## జెండాకు సెలవు..!

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయలేదు. ప్రతి సంవత్సరం లాగే జాతీయ జెండా ఆవిష్కరణకు ప్రజలు ఉదయాన్నే బ్యాంకుకు చేరుకున్నారు. కానీ అధికారులు రాక పోవడంతో గేటు తాళం చూసి వెనుదీరిగారు. దేశమంతా మువ్వన్నెల జాతీయ జెండాను గౌరవిస్తూ, త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తు జెండా వందనం చేస్తుంటే బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ జెండాను గౌరవిస్తూ ఆదర్శంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండలంలో వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగరవేయగా కార్యక్రమంలో గ్రామస్తులు, ఎస్ఎంసి చైర్మన్లు, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నామవరం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జండా వందన అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పేరుపనేని శ్రీనివాసరావు వీరపనేని శ్రీనివాసరావు ఎస్ఎంసి చైర్మన్ దర్శ బాలకృష్ణ, గ్రామస్తులు, ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గరిడేపల్లి శ్రీనివాసరావు, రాణి తదితరులు పాల్గొన్నారు

## షైన్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని రావినూతల షైన్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పాషా జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు పాఠశాల విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతబూని సాయిబాబా గుడి వద్ద నుండి ఖమ్మం సెంటర్ వరకు బారి ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో నృత్యాలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ పాషా మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థులలో జాతీయ భావం పెంపొందించేందుకు ర్యాలీ నిర్వహించామని,అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ సరిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దోన్పాల్‌లో సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దోన్పాల్ గ్రామంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన విధానం గురించి అధికారులు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ అభిమతం అని, నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 31 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఏ ఒక్కరూ మినహాయించబడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారుల జాబితాలో అనర్హులకు చోటు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అర్హులను గుర్తించిన మీదట ప్రజా పాలన గ్రామ సభలలో పేర్లు చదివి వినిపించి, గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల తుది జాబితా రూపొందించామని వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద మంజూరీలు పొందిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రేపటి నుండి రూ. 6 వేలు చొప్పున నగదు జమ కానుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం నాలుగు విడతలలో ఆన్ లైన్ విధానం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని ఇతరులకు స్ఫూర్తిగా నిలువాలని కలెక్టర్ హితవు పలికారు. ఆహార భద్రత (రేషన్) కార్డులను అర్హులైన వారికి కొత్తవి మంజూరు చేయడంతో పాటు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం సైతం జరుగుతుందన్నారు. కాగా, ఆయా పథకాల కింద మంజూరీ పత్రాలు పొందిన లబ్ధిదారులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ముఖ్య అతిథి గా విచ్చేసి సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్ ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ తిరుమల, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీధర్, ఏపీఓ ప్రమీల, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ సంకల్పం

- అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లాంచనంగా ప్రారంభం
- రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్ల గూడెం గ్రామం లో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలు వీక్షించారు. మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.ప్రజల జీవన పెంపొందించేందుకు సంక్షేమ పథకాలను తీసుకొనిరావడం జరిగింది తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ముందెన్నడు లేని రీతిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆత్మీయ భరోసా కింద గుంట భూమిలేని నిరుపేదలకు కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000లు చొప్పున మొదట విడత ఆరు వేల చొప్పున, రెండో విడత ఆరు రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు. రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకి ఎకరానికి 12000 చొప్పున అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, అదనంగా కుటుంబ సభ్యులను పేర్లు యాడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వడం జరుగుతుందని, ఇంటి స్థలం ఉండి కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద పది లక్షల ఇవ్వడం జరిగిందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం జరిగిందని, సన్నబియ్యానికి రూ.500ల బోనస్ ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు. భారతదేశ చరిత్రలోనే ఎక్కువ గా ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వాలని, భూమిలేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

అర్హులైన ప్రతి వారికి సంక్షేమ పథకాలు అందుతాయి ఎవరు నిరాశ చెందవద్దు తెలిపారు.లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామ సభలు పెట్టిందే అర్హులైన వారిని ఎంపిక చేసి అందరి సమక్షంలో సమావేశమై చర్చించి అర్హులకు ఇవ్వడం జరిగింద న్నారు. అర్హులైన లబ్ధిదారులు లిస్టులో పేరు ఆందోళనకు గురికా వద్దని అర్హులందరికీ అధికారులు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేప ట్టిన నాతాళ్ళగూడెం నుండే నాలుగు పథకాలను లాంఛనంగా అర్హులకు పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుపై సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఈ పథకాలు ఈ గ్రామాన్ని ఎన్నుకోవడంతో పండగ వాతావరణంలో అట్టహాసంగా నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు లాంఛనంగా ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా సర్వే నిర్వహించడం జరిగిందని, అర్హులందరికీ ఈ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలుగా మొదటి విడత ఆరు వేలు, రెండో విడత ఆరు వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు గుంట భూమిలేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఇవ్వడం జరుగుతుందని, పేదవారి సొంత ఇంటి కళ నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వలిగొండ మార్కెట్ చైర్మన్ భూక్య భీమా నాయక్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
27-01-2025


# ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశం భారత్

- ప్రగతి పథంలో యాదాద్రి భువనగిరి జిల్లా
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి రావడంతో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవడం హర్షణీయమని యాదాద్రి జిల్లా కలెక్టర్ అన్నారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాచకొండ భువనగిరి డిసిపి రాజేష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. దేశమంతా ఆనందోత్సవాల మధ్య గణతంత్ర దినోత్సవాలను గ్రామ గ్రామాన పర్వదినంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, డీసీపీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, ఏసీపీ రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

## మాక్లూర్‌లో గణతంత్ర వేడుకలు..

### రెపరెలాడిన త్రివర్ణ పతకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో 76వ గణతంత్ర దినోత్సవ వేడులు అధికారులు అనధికారులు ఘనంగా జరుపుకొన్నారు.మాక్లూర్ పజాపరిషద్ కార్యాలయ ఆవరణలో ట్రేని కలెక్టర్ సంకేత్ కుమార్ ,తహాశీల్ కార్యాలయంలో తహదిల్దార్ శేఖర్, మాక్లూర్ గ్రామపంచాయతీలో సెక్రెట్రి రాకేష్ ధర్మశాలవద్ద వీడిసి అధ్యక్షులు ప్రసాద్, సొసైటీ ఆవరణలో సొసైటీ ఛైర్మెన్ బూరోళ్ల అశోక్, ఆయపార్టీల కార్యాలయ ఆవరణలో అయ్యార్తి నాయకులు, అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి మూడురంగుల జాతీయ జెండాను ఎగురవేసి జాతీయగీతం ఆలపిస్తూ జెండావందనం చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థి విద్యార్థులకు ఆటలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.

## అంబేద్కర్ సెంటర్ నందు ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



పాతర్లపాడు గ్రామం లో అంబేద్కర్ సెంటర్ నందు గణతంత్ర దినోత్సవం వేడుకలు చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న దారేల్లి రమేష్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో మన దేశం అగ్ర రాజ్యాంగ నిలిచింది అనడంలో ఎలాంటి సందేహము లేదు. అలాంటి ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలి. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26వ తేదీ నుంచి మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ ఈ దేశానికి ఒక అపురూపమైనటువంటి పునాదిని అందించింది. భారత రాజ్యాంగం పునాది పైనే మన దేశం ప్రజాస్వామిక విలువలను రూపుదిద్దుకుంది. ప్రజాస్వామ్య విలువలతో పాటు మానవీయ విలువలు కూడా అందులో ఉన్నాయి. శాస్త్రీయ అవగాహన, లౌకికత్వం, జీవించే హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ ఇవన్నీ ప్రజాస్వామిక విలువలు మనందరికీ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించాయి. అలాంటి అత్యున్నతమైనటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. రిపబ్లిక్ డే సందర్భంగా దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేలా కదలాల్సిన అవసరం ఉంది. ఈ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. లేని పక్షంలో దేశంలో అవినీతి అలక్ష్యం, నిర్లక్ష్యం, వారసత్వం, బంధుప్రీతి దౌర్జన్యం, గుండాయిజం ,కుల ,మత మౌఢ్యం, పెచ్చుమీరి స్వార్ధరాజకీయం ద్వారా అధికారం కొద్ది మంది చేతుల్లో ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో దారేల్లి రమేష్, చెరుకుపల్లి కొండలరావు,ఐతం సుందర్ రావు, జడ్పీహెచ్ఎస్, స్కూల్ ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తానాకలాన్‌లో సఫాయి కార్మికులకు దుస్తులు పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని తానాకలాన్ గ్రామంలో సఫాయి కార్మికులకు గ్రామానికి చెందిన మంగల్ పల్లి నర్సిములు దుస్తులను, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈమేరకు ఆదివారం ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని ఛత్రపతిశివాజీ విగ్రహం వద్ద గ్రామ సఫాయి కార్మికులకు, సిబ్బందికి సన్మానించి దుస్తులను పంపిణీ చేసి నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ...గ్రామ సేవకులే దేశ సేవకులుగా భావించి వారు చేస్తున్న సేవకు వారిని సన్మానించి నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సూరకిరణ్, అబ్బయ్య,అనీల్ రెడ్డి, శ్రీనివాస్,సురేష్, భాస్కర్ రెడ్డి, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో పలుకుటుంబాలను ఆర్మూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ మాజి ఎంఎల్ఎఆశన్నగారి జీవన్ రెడ్డి పరామర్శించారు. మాక్లూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, హీరమల్ల లక్మి నారాయణ గుండె నొప్పితో మరణించారు. వారికుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్యారు. అలాగే గుండ్లనారాయణ, తాజు నానమ్మ, అప్ప తండ్రి మృతి చెందడముతో, వారి ఇంటికి వెల్లి పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో ఈయనతోపాటు వారి సోదరులు రాజేశ్వరరెడ్డి, మాక్లూర్ మండల మాజి అధ్యక్షులు మాస్తా ప్రభాకర్. మాక్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ రావు, మండల మాజీ కోప్షన్ మెంబర్ కోక హైమద్, మాజీ మాజీ విడిసి అధ్యక్షులు దర్గల సాయిలు, డక్ ఫారం కొత్తపెద్ద గంగాధర్, తదితరులున్నారు.

## సింగాపూర్ వార్డులో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు సింగాపూర్ లో స్థానిక కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మమ్మ పాపిరెడ్డి దంపతులు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వార్డు ప్రజలు మంచినీటి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. రానున్న రోజులలో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ ప్రజలకు వాటర్ ప్లాంట్ ను అందించడం గొప్ప విషయం అన్నారు. తాగునీటి సమస్య లేకుండా దాతలు ముందుకు వచ్చి శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పంచముఖ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ఆలయ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కౌన్సిలర్ దంపతులు ఆవిష్కరించారు.

## మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో గౌరవించడం పట్ల బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హర్ష వ్యక్తం చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకొని ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యవహారాల విభాగంలో భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటి పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగకు దక్కడం సంతోషకర విషయం అన్నారు. భారతదేశ నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డుకి తెలంగాణ రాష్ట్రం నుండి ప్రజా వ్యవహారాలు వివాహంలో మంద కృష్ణ మాదిగను ఎంపిక చేయడం మాదిగ, ఉపకులాల వర్గాలకు గౌరవం దక్కిందన్నారు. అందు కు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం, బాన్సువాడ మండలం, పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుండి ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాదిగ, ఉపకులాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజే శాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. కాకతీయ హైస్కూల్, విశ్వ వికాస్, ఆర్.బీ.వీ.ఆర్.ఆర్, అభ్యాస స్కూల్, విజయ్ హైస్కూల్ తదితర పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో జరుపుకున్నట్లు అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ముందుగా ట్రస్ట్ చైర్మన్ వేద్ ప్రకాష్ మిట్టల్ జెండా ఆవిష్కరించి సభ్యులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్రేశ్వర ఆలయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర ఆలయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది.అత్యంత పురాతన ఆలయం అయిన శ్రీ చక్రేశ్వరాలయం ఆవిర్భావ వేడుకలను ఈ నెల 29న నిర్వహిస్తున్నారు. ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షులు హరికాంత్ చారి తెలిపారు.29న తెల్లవారు జాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తలు సురా లింగం,కమల భూమేష్ లు ఉన్నారు.

## ఖేలో ఇండియా విలువిద్య శిక్షకుడికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఖేలో ఇండియా ఆర్చరీ శిక్షకుడు మద్దుల మురళిని జిల్లా జడ్జి సునీత కుంచాల ఘనంగా సన్మానించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. అనంతరం జిల్లా జడ్జ్ కుంచాల సునీత చేతుల మీదుగా ఖేలో ఇండియా విలువిద్య శిక్షకుడికి మద్దుల మురళిని మెమొంటోతో సన్మానించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
27-01-2025


# జేఎన్టీయూహెచ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**మొక్కలు నాటి ప్రతిజ్ఞ..**

**భారత రాజ్యాంగ గౌరవాన్ని కాపాడడానికి కృషి చేస్తాం**

**స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జెంఎన్టియుహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్.**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జేఎన్టీయూహెచ్ కూకట్పల్లిలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం మరియు జేఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి, విశ్వ విద్యాలయ పరిపాలన భవనం ముందు చెట్లను నాటటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, శివ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మేము అనగా జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులం. దేశంలోని ప్రముఖమైన సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో ఒకటైన జెఎన్టియుహెచ్‌లో అడ్మిషన్ పొందినందుకు మేము గర్విస్తున్నాం. ఇంతటి ప్రముఖమైన విశ్వవిద్యాలయంలో చదువుకునే అవకాశం కలగడానికి కారణమైన భారత రాజ్యాంగాన్ని ఎల్లప్పుడు గౌరవిస్తాము. సదా ఎల్లవేళలా భారత రాజ్యాంగ గౌరవాన్ని కాపాడడానికి కృషి చేస్తాం. ఆ భారత రాజ్యాంగ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా మేము మా విధులను, భాధ్యతలను, నిర్వర్తిస్తూ జె ఎన్ టీయుహెచ్ విశ్వ విద్యాలయాన్ని, విశ్వ విద్యాలయ ప్రతిష్టకు భంగం కలగకుండా, రానున్న రోజుల్లో మా ఈ విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేలా కృషి చేస్తామని, అదేవిధంగా కోంత మంది వ్యక్తిగత ఎ జెండాల నుండి, స్వార్థ రాజకీయాల నుండి, విచ్ఛిన్నకర శక్తులు మరియు సంఘ విద్రోహ శక్తుల కుయుక్తుల నుండి విశ్వవిద్యాలయాన్ని కాపాడుతూ, విశ్వ విద్యాలయ ప్రతిష్టను ఎల్లలు దాటేలా కృషి చేస్తామని, విద్యార్థులుగా మా భాధ్యతలను నిర్వర్తిస్తామని, అధికార యంత్రాంగానికి తమ భాధ్యతలను గుర్తు ఉండేలా ప్రశ్నిస్తూ భారత రాజ్యాంగ ఆకాంక్షలకు అనుగణంగా జెఎన్ టీయుహెచ్ విద్యార్థులుగా జెఎన్‌టియు హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. విశ్వవిద్యాలయం అంతా ఒక కుటుంబం వలె, విశ్వ విద్యాలయ అభివృద్ధి అనే ఒకే ఉన్నత లక్ష్యం తో, గొప్ప ఆశయంతో, సామాజిక సమరసతతో అందరం కలిసి పనిచేసి, విశ్వ విద్యాలయాన్ని అన్ని రంగాల్లో ముందుండేలా అధ్యాపకులతో పాటు విద్యార్థులుగా మనం సైతం కృషి చేస్తూ మా దేశభక్తిని చాటుకుంటామని, 76వ గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగం మరియు భారత మువ్వన్నెల త్రివర్ణ పతాకం సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రోహిత్ రెడ్డి, అరవింద్ కుమార్ సాయి రాథోడ్ ,నితిన్ ,సాగర్ , దుర్గాప్రసాద్ ,ధనుంజయ్ ,ఆనంద్, జయరాం సంతోష్ ,ఉదయ్, చైతన్య, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జెఎన్టియుహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్..తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి బాయ్స్ హై స్కూల్లో గణతంత్ర వేడుకలు

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి**




టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి బాయ్స్ హై స్కూల్ లో76 గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నాట్య ప్రదర్శనలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఎన్ ఎన్ సి, విద్యార్థులుకవ్వతులు చాలా బాగా చేశారు. విద్యార్థులు మెరుగైన విద్యను ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని టెన్త్ క్లాసులో టెన్ బై టెన్ త్రిబుల్ ఐటీలో వచ్చే విధంగా శ్రద్ధగా చదవాలని వారు సూచించారు. సొసైటీ చైర్మన్ రాజా గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలను శ్రద్ధగా విని.. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గ్రామముకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. అలాగే రిటైర్డ్ పిడి .బాగా రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆటలతో పాటు, చదువుపై శ్రద్ధ పెట్టి, ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగాలలో స్థిరపడాలని వారు విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యారాలు ప్రసన్న దేవి, శ్రీధర్, ప్రసన్నలక్ష్మి, అనిల్ కుమార్, వేణు గోపాల్, రవీందర్ రెడ్డి, మంగ, ఈశ్వర్ గణతంత్ర దినోత్సవం లో ఎన్ ఎన్ సి, కమాండర్ అనిల్ కుమార్ ఇంకావిద్యార్థులకు ఇంకావిద్యను కూడా అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు ముదాం శ్రీనివాస్, బుడ్డా రవి, బుడ్డ శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయం, వెంకటపాపయ్య నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్, సాయి నగర్ వెస్ట్, సాయి నగర్ ఈస్ట్, జి.ఎస్.ఆర్ నగర్, ఆశా నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్, చక్రధారి నగర్, అంబెడ్కర్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలలో శంషిగుడా వార్డ్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి,జెండావందనంచేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మాక్లూర్ ఎఎస్ఐకి అతి ఉత్కృష్ట సేవాపథకం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మక్లూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న.కె. గంగాధర్ కి, అతి ఉత్కృష్ట సేవాపథకం లభించింది. 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో కలెక్టర్ చేతుల మీదుగా ఈ సేవాపథకం మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాధర్ అందుకున్నారు. ఈయనకు, మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.

## ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ఉత్నూర్ గ్రామంలో ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యాపార వేత్తలకు పెట్టుబడులకు బెస్ట్ ప్లేస్ తెలంగాణ

**ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఎస్ ఈ ఏ సనాతన ఎంట్రెప్రినేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోమా కన్వేషన్ హాల్ నాచారం లో నిర్వహించిన బిజినెస్ మీట్ అండ్ ఎక్స్పో 2025 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లుడుతూ ప్రజా ప్రభుత్వం విధానాలతో రాష్టానికి భారీగా పెట్టుబడులు, దావోస్ లో రికార్డ్ స్థాయిలో 1,78,950 కోట్లు పెట్టుబడులు సాధించాం. పారిశ్రామికవేత్తలను ఆకట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ), పెట్టుబడులకు దోహదపడ్డ యంగ్ ఇండియా సిల్క్ యూనివర్సిటీ, ఈ పెట్టుబడులతో 49,500 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని అన్నారు. వ్యాపార వేత్తలకు తెలంగాణ రాష్టం ఒక భూతల స్వర్గం అని అన్నారు. రాష్ట భవిష్యతు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏ జాతీయ టీమ్, తెలంగాణ టీమ్, బోర్డు అఫ్ ట్రస్టీస్, పెద్ద ఎత్తున వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణారావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కె. పి. హెచ్.బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహము, కె. పి. హెచ్.బి మెయిన్ రోడ్ ఆటో స్టాండ్, హైదరనగర్ బస్సు స్టాప్ దగ్గర వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు .. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహాను భావుల త్యాగ ఫలితంగా స్వతంత్రం సాధించుకున్నామని ..అలాగే మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం రోజు దేశమంతా మువ్వన్నెల పతాకం తో రెపరెపలాడించి.. రాజ్యాంగం రూపొందించిన అంబేద్కర్ వంటి మహానుభావులు కృషిని భావితరాలకు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ సంబురాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, 121 కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్, మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు స్వాతంత్ర్య దినోత్సవ సంబురాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు గౌడ్, వెంకటేష్ నేత, శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు, పరశురాం,శంకర్ రావు, ఏక్ నాద్, మహిళా నాయకురాలు వాణి, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## మండల ఉత్తమ ప్రత్యేక అధికారిగా రజిత

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండల ప్రత్యేక అధికారి రజిత ఉత్తమ అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించు కొని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమెకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. మండల ప్రత్యేక అధికారిగా ఆమె అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించింది కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, జిల్లా ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి ఎస్పి చైతన్య రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి నాయకులు ఉన్నారు.

## ముదిరాజ్ సంఘం కొత్త బాన్సువాడ అధ్యక్షుడిగా ఉప్పరి లింగం నియామకం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ముదిరాజ్ సంఘం కొత్త బాన్సువాడ అధ్యక్షుడిగా ఉప్పరి లింగం ను కమిటీ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడోసారి అధ్యక్షుడిగా ఉప్పరి లింగం ఎన్నిక కావడం విశేషం. నూతన అధ్యక్షుడిగా ఉప్పరి లింగం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి నవీన్, ఉపాధ్యక్షులుగా ఉప్పరి కాశీనాథ్, కోశాధికారిగా ఆర్. శంకర్, సహాయ కార్యదర్శులుగా గా వెంకటేష్, దిలీప్ కుమార్, రాపర్తి రాజు, సలహాదారులుగా ఏం. సంగమేశ్వర్, మొగులయ్య, విట్టల్, సాయిలు, రాజు, యు. హనుమాన్లు, జీ. హనుమాన్లు, ఆర్. హనుమాలు, డి. విజయ, లను ఎంపిక చేసినట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కొత్త బాన్సువాడ ప్రతినిధులు, సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

**జాతీయ పతాకవిష్కరణ మహొత్సవం..**

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం కొత్త బాన్సువాడ భవనం ముందు అధ్యక్షుడు ఉప్పర్ లింగం కరకములచే జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కొత్త బాన్సువాడ నూతన కార్యవర్గం ప్రతినిధులు, సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జి బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులు వాడవాడల ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జాతీయ పతాకం సగర్వంగా రెపరెపలాడింది. కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ , పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రతి డివిజన్ లో స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు స్వాతంత్ర్య పోరాట యోధులు గాంధీజీ, నెహ్రూ, సుభాష్, చంద్రబోస్ ఫోటోలకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నాటి స్వాతంత్ర సం గ్రామంలో జీవితాల్ని త్యాగం చేసి భరతమాత విముక్తి కల్పించారన్నారు. ప్రపంచ దేశాల్లోనే మన రాజ్యాంగం బలమైనదని ఆలాంటి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు భారత దేశానికి పండగ లాంటి రోజన్నారు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
27-01-2025


# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం



(మొదటి పేజీ తరువాయి)..

పెంచామని, ఏడాదికి ఎకరాకు రూ.12వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున రైతు భరోసాను చెల్లించ బోతున్నట్టు చెప్పారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావని, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని స్పష్టం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చొప్పున 10 లక్షల కుటుంబాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి

ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఎన్నికల వాగ్దానాలను అమలుచేస్తూ నిరూపించు కున్నామని సీఎం తెలిపారు. గత పదేండ్లలో పేదలకు ప్రభుత్వ ఇండ్లు రాలేదని అన్నారు. గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేండ్లపాటు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. బడుగు,బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ ధరలను నియంత్రిస్తూ రూ.500కే గ్యాస్ పంపిణీ చేసేలా నిర్ణయం చేశామన్నారు. ఆలయాలకు వెళ్ళాలన్నా, పోవాలన్నా రవాణా చార్జీలతో ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా కోటి 23 లక్షల మందికి ప్రయాణ భారం తగ్గించామని తెలిపారు. ఆర్టీసీకి రూ.4000 కోట్లు చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అంటేనే కాంగ్రెస్ గుర్తుకు వస్తుందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకుపైగా నిర్మించి పేదల సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే వర్ణికా రెడ్డి, మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మాపురం గ్రామంలో రైతు భరోసా కు 572 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు12 మంది లబ్ధిదారులను 69 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో మారయ్య గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన ఏవో కృష్ణ కాంత్ ఎం పి ఎస్ ఓ చింతమల రమేష్ పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న మహేశ్వరి



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల మహేశ్వరి ఉత్తమ ఎంప్లాయ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రెవెన్యూ శాఖలో తను చేసిన సేవకు గుర్తింపుగా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు దక్కిందని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ప్రజాసేవలో ముందున్న వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

## మందకృష్ణ మాదిగ ప్రజాసేవకు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయం..

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నలభై ఏళ్ల ప్రజా సేవా జీవితంలో ముప్పై ఏండ్ల సామాజిక ఉద్యమాన్ని నడిపి, అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత, ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ ప్రదాత, వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్సై, తెలంగాణ అమరుల వీరుల కుటుంబాల భరోసై, తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నం పెంచిన, ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన ఎంఆర్పీయస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు రావడం అభినందనీ యమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని, నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ గ్రామాన జెండా పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని 76వ గణతంత్ర దినోత్సవ ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఐకెపి భవనంలో ఏపీఎం శ్రీనివాస్,వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ,సిఐ కార్యాలయంలో సిఐ .సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, ఎస్సైనాయక్, గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు గ్రామాల్లోని యువజన సంఘాలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు పాఠశాలల్లో విద్యార్థులు ప్రధాన వీధుల గుండా విద్యార్థులు ర్యాలీగా వెళుతూ మహనీయుల గురించి నినాదాలు చేశారు. విద్యార్థులకు ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీచేశారు.

## తుంగతుర్తి మండల కేంద్రంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు.తుంగతుర్తి మండలం లోని పలు ఆఫీసులు, పాఠశాలలు, కోర్టు,తాసిల్దార్ కార్యాలయ, పోలీస్ స్టేషన్. అగ్రికల్చర్. వెలుగు ప్రాజెక్టు కేంద్రం. మార్కెట్ ఆఫీస్. రైతు సహకార సంఘం, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,మైనార్టీ గురుకుల పాఠశాల,బీసీ గురుకుల, ఎస్సీ గురుకుల, పాఠశాలలో కాలేజీలలో పలు కార్యాలయాలలో మూడు రంగుల జెండాలను ఎగరవేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు జోహార్లు అర్పించారు. స్వాతంత్ర సమరయోధులు జోహార్ లాల్ నెహ్రూ. మహాత్మా గాంధీ,నేతాజీ, భగత్ సింగ్,పలువురు స్వాతంత్ర సమరయోధులు ఆనాడు పోరాటం చేసి స్వాతంత్రాన్ని సాధించారు. వారి అడుగుజాడలలో మన దేశ ప్రజలు ప్రభుత్వాలు నడుచుకుంటూ వారి ఆశయాలను నిలబెట్టి అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి చట్టాలను చేశారు. ఆ చట్టాలే ఈనాటికి మన దేశంలో అమలు జరుగుతున్నాయి. అలాంటి మహోన్నత నాయకులను స్మరిస్తూ ఈరోజు 26 జనవరి సందర్భంగా పలు పాఠశాలలలో విద్యార్థులకు ఆటల పోటీలను పెట్టి వారికి బహుమతులు కూడా అందజేశారు.

## పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు గ్రామ పంచాయతీకార్యదర్శి లక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఐకెపి సీసీ, ఆశ వర్కర్ల, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలునాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వడ్ల శ్రీనివాస్, బండి గణేష్, ముదాం శ్రీనివాస్, ఎక్స్ ఎంపిటిసి సభ్యుడు రాజలింగం, ఇటిక్యాలసురేందర్ రెడ్డి, బద్దబుచ్చయ్య, బాలు, పిల్లి సంతోష్, మంగళ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ వడ్ల బ్రహ్మచారి, ఎక్స్ సభ్యుడు కోదూరు సాయ గౌడ్, దాచేపల్లి అశోక్, ఇటిక్యాల వెంకటేశ్వర్ రెడ్డి, మంగలినర్సింలు, చిన్నోళ్ల శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి, కారే రవి, చిన్న నరసింహులు, మన్నే శ్రీనివాస్, బైండ్ల పరుశరాములు, ఈరస్వామి, అల్లాడి దర్శన్, రాధా నర్సింలు, వంగూరు వెంకటేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని చైర్మన్ బాలగోని రాజా గౌడ్ ఆవిష్కరించారు. అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు సొసైటీ సిబ్బంది ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలతో రైతులకు సేవలందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, వైస్ చైర్మన్ విట్టల్, సొసైటీ సి ఓ మోహన్ గౌడ్, ఎక్స్ ఎంపిటిసి సభ్యుడు కోదూరు సాయ గౌడ్, డైరెక్టర్లు సల్మేడ బాబు, బాగన్న, సూరంకిష్టయ్య, హనుమంత్ రెడ్డి, మంద రాజమణి, నట్ట ఎల్లవ్వ, చక్రియ, రాదం రాజమ్మ, మంద రాములు, ఇటిక్యాల బాగా రెడ్డి, మైపాల్ రెడ్డి గణతంత్ర వేడుకల్లో గ్రామ ప్రజలు నాయకులు తిప్పని ఇస్తారి, ప్రశాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, విట్టల్ రెడ్డి, వెంకటస్వామి, యోగి, వడ్ల బ్రహ్మానందం, కాశగోని స్వామి, బుద్ధ రాజు, మంగలిబాబు, మంగలి విక్షపతి, భూష గౌడ్, గ్రామ ప్రజలు,గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు

## తెలంగాణ గెజిటెడ్ అధికారులకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం పత్రాన్ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆర్ .దేవేందర్, సెక్రటరీ బి సాయి రెడ్డి కి అందించడం జరిగింది. టీ జీఓ నిర్వహించిన రక్తదాన శిబిరాలు హెల్త్ క్యాంప్ కాలేజీ స్టూడెంట్స్ వ్యాసరచన వకృత్వ పోటీలలో ఎగ్జామినేషన్ ఎస్సై రైటింగ్ నిర్వహించడం ప్రతి అధికారిక కార్యక్రమంలో చేయూత ఇవ్వడానికి ముందుండా మన పురస్కారానికి అందించడం జరిగింది. 1. భారత ఆర్థిక వ్యవస్థలో పశు సంపద-పాత్ర2 రోడ్డు భద్రత లో విద్యార్థుల పాత్ర,ఈరోజు టి జీవో ద్వారా నిర్వహించిన ఎస్సే రైటింగ్ ఎగ్జామ్ క్యాంపులేషన్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అడిషనల్ కలెక్టర్ శ్రీ, డా, విక్టర్ గారిచే బహుమతులు ప్రధానం చేశారు.

## భిక్కనూర్ ఉత్తమ సీఐగా సంపత్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సంపత్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. సర్కిల్ పరిధిలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుఉత్తమ అవార్డు లభించింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి డి.ఎస్.పి చైతన్య రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బ్రహ్మయ్య పోలీస్ స్టేషన్లో సిఐ రఘువీర్ రెడ్డి ఎస్సై ఐలయ్య ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ డి ఈ పెద్దయ్య పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ డిఇ బాబురావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కృష్ణకాంత్ సబ్ స్టేషన్ లో ఏఈ మహేంద్ర నాథ్ మహిళా సమైక్య కార్యాలయంలో ఏపిఎం శోభ రాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హర్షవర్ధన్ పశు వైద్యశాలలో వెటర్నరీ డాక్టర్ రవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 జనవరి 26 భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అని అన్నారు. ఈ రోజుని గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి రాశారని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం నేడు దేశానికి దిక్సూచి మారిందని అన్నారు. భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్క పౌరుడు తప్పక తెలుసుకోవాలని సూచించారు.

## రోల్‌మోడల్‌గా తెలంగాణ..

రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ గురుకుల, హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దావోస్ సదస్సులో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ రికార్డు సృష్టించింది" అని గవర్నర్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. "స్వేచ్ఛ ప్రత్యేక హక్కులకు .....% అది బాధ్యత" అన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం, సామరస్యం, అభివృద్ధి వైపు తెలంగాణ పయనిస్తోంది" అని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన పలువురు అధికారులకు ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారాలు అందజేశారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
27-01-2025


# సెర్ప్ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు

**సెర్ప్ ఉద్యోగులకు అవార్డుల పంట**

**అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యా శారద, డిఆర్డిఓ కౌసల్య దేవి**

వరంగల్,జనవరి26,టైమ్స్ ఆఫ్ వార్త:



విధినిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా సెర్ప్ ఉద్యోగులను జిల్లా అధికారులు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ఆదివారం కిలా వరంగల్ కుష్మా హాల్ వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సత్య సరదా దేవి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. పేద మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసి పారిశ్రామిక రంగాల్లో సుస్థిరపరచుటకు నిరంతరం కృషి చేస్తున్న సెర్ప్ అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఐబి విభాగం) మునిగాల దయాకర్, ఏపిఎం సురేష్, సీసీలు యాకూబ్, సుజాత లతోపాటు అటెండర్ కమలమ్మ లు ఉత్తమ ఉద్యోగ అవార్డులను అందుకున్నారు. అనంతరం వీరిని అడిషనల్ కలెక్టర్ డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఆర్డిఏ సెర్ప్ ఉద్యోగులు అభినందించారు.

# హుస్సేన్ సాగర్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారత మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భరత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. పీపుల్స్ ప్లాజా వేదిక వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఆదివారం రాత్రి బాణసంచా పేల్చేందుకు తెలంగాణ టూరిజం శాఖకు చెందిన రెండు బోట్లలో బాణ సంచా సామగ్రిని హుస్సేన్ సాగర్ మధ్యలోకి తీసుకెళ్లారు. టపాసులు పేలుస్తున్న క్రమంలో నిప్పు రవ్వలు తిరిగి అదే బోట్లపై పడటంతో వాటిలో నిల్వ చేసిన బాణసంచా పేలి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో రెండు బోట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో రెండు బోట్లలో ఏడుగురు ఉండగా వారిలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం**

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా**

టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట







కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావు పల్లె (బొక్కలగూడెం) గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించడంతో పాటు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసే కార్యక్రమానికి అటవీ పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30 మంది లబ్ధిదారులకు రూ.1,26,000 రూపాయలు, రేషన్ కార్డులు లబ్ధిదారులు 108, రైతు భరోసా 347 మందికి 851 ఎకరాలు రూపాయలు 51లక్ష 5వేల 224, ఇందిరమ్మ ఇండ్లు 91 మంది లబ్ధిదారులకు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. విలీన గ్రామాలు చాలా ఉన్నాయని దళిత కుటుంబాలు ఎక్కువ ఉన్న క్రమంలో ఇందిరమ్మ ఇల్లు మరో 1500 కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నిజమైన అర్హులకు లబ్ధి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అందరం మాకు రైతు భరోసా వద్దు అని చెప్పినమని అన్నారు. నిరుపేద రైతులకు, కూలీలకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బొక్కలగూడెం (వెంకట్రావు పల్లె) గ్రామ వేదికగా జరిగిన కార్యక్రమంలో మా నియోజవర్గానికి మరింత నిధులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోనే పేదలను, రైతులను, కాపాడుకుంటుందన్నారు. అలాగే గృహ నిర్మాణాల శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డిని నా నియోజకవర్గానికి మరిన్ని ఎక్కువ ఇల్లు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. హనుమకొండ జిల్లా ఎలా అయితే అభివృద్ధిలో ముందుకు వెళుతుందో వరంగల్ జిల్లాకు కూడా ఎక్కువ నిధులు కేటాయించి జిల్లాను వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపిస్తూ నేడు నాలుగు పథకాలు ఎంపిక చేసుకొని అర్హులైన వారికి పారదర్శకంగా ఈ ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ ముందుకునడుస్తున్నారని తెలిపారు. మీ దీవెనలు మాకు అవసరము, ఈ నాలుగేళ్లలో రానున్న రోజులలో కూడా ఎంత కష్టమైనా మనకు ఎంత లోటు బడ్జెట్ ఉన్నా కూడా ఇన్ని పథకాలు తీసుకోరావడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మకూడదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు. రైతు రుణమాఫీ చేసి సుమారు రూ.24 వేల కోట్ల రైతు రుణమాఫీ జరిగింది, అదే విధంగా రైతులకు రైతులు సంక్షేమమే కాకుండా నిరుద్యోగులకు కూడా ఉద్యోగాలు ఇచ్చి దాదాపు 56,000 ఉద్యోగాలు ఇచ్చారు. వరంగల్ కి సంబంధించి కూడా ఎన్నో సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. అలాగే మీ ఎమ్మెల్యే నాగరాజు చెప్పినట్టు జిల్లాకి నియోజకవర్గానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుండేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వివిధ శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషా, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా

**ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

వర్ధన్నపేట,26జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

వర్ధన్నపేట నియోజకవర్గంలోని పట్టణకేంద్రంలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పల్లెల్లో వాడ వాడలా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.



**జాతీయ జెండా పతాకావిష్కరణ చేస్తున్న వర్ధన్నపేట ఎంఎల్‌ఏ కె.ఆర్.నాగరాజు**



బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో...



కొండాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అనురాగినణి రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా పతాకావిష్కరణ...



అంబేద్కర్ సెంటర్ లో...



ఇల్లంద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ..

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- **కాకతీయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ**
- **ముగిసిన రెండు రోజుల శిక్షణ శిబిరం**



వరంగల్, 26జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

యువత మత్తుకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ పిలుపునిచ్చారు.ఆదివారం నెహ్రూ యువ కేంద్ర, వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో మాథెమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో మత్తు, మాదకద్రవ్యాల నియంత్రణపై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజుల నుండి జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా, శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.ఈసం నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువగా యువత ఉన్న దేశం భారతదేశం అని, యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఎంతో శక్తి యుక్తులు ఉన్న యువత వారి నైపుణ్యాలను వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే విధంగా మలుచుకోవాలని, మత్తుకు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్ గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డా.వాళ్ళాల పృథ్వీరాజ్ వివిధ రోల్ ప్లేస్, చాట్ ప్రజెంటేషన్ ద్వారా కమ్యూనిటీ మొబైలైజేషన్ పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా యువత పని చేయాలని, మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనీ సూచనలు చేశారు. యాంటీ నార్కోటిక్స్ సి.ఐ.రవీందర్ మాట్లాడుతూ పిపిటి ప్రెజెంటేషన్ తో యువతకి మాదక ద్రవ్యాలు తీసుకుంటే ఏలాంటి అనర్ధాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్, హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. క్షేత్ర పర్యటనలో భాగంగా యువతీ యువకులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సైకియాట్రిస్టు డిపార్ట్మెంట్ లోని డా.సాయికిరణ్, ప్రొఫెసర్ మురళి, డా.నవీన్ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న డ్రగ్స్ అడిక్టెడ్ రోగులను సందర్శించి డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్ధాలు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ, హాస్టల్స్ డైరెక్టర్ డా.ఎల్.పి. రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, నెహ్రూ యువ కేంద్ర సూపర్డెంట్ బానోతు దేవిలాల్, న్యాయవాది బానోతు మహేందర్, యాస్మీన్ బి ఈ డి కళాశాల అధ్యాపకులు సింగారం ప్రవీణ్, టీమ్ లీడర్ చిట్యాల రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి శిక్షణ పొందిన 25 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాయపర్తి,26జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



రాయపర్తి మండలంలోని పెర్కేవేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద, దేశభక్తి పాటలకు నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ కుమార్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రమేష్, ఎన్. నరేందర్, పి.సమ్మయ్య, ఎం.జగన్, మదన కాలేశ్వరరావు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్ పై హైదరాబాద్ గెలుపు

హిమాచల్ ప్రదేశ్‌తో ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య హైదరాబాద్ టీమ్ ఇన్నింగ్స్ 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 565 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (177) అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. ఇక హిమాచల్ ప్రదేశ్ తొఇ ఇన్నింగ్స్‌లో 275 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఫాలోఆన్ ఆడక తప్పలేదు. తర్వాత రెండో ఇన్నింగ్స్ చేపట్టిన హిమాచల్ 45.4 ఓవర్లలో 247 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ శుభమ్ అరోరా (66), అంకిత్ కల్సి (44), వైభవ్ (32) పరుగులు చేశారు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ ఆరు, అనికేత్ రెడ్డి నాలుగు వికెట్లు పడగొట్టారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066